
# వైద్య నారాయణం



ఆరోగ్య సమాచార స్రవంతి / చీఫ్ పేట్రన్ డా॥ పి. సింధూర / సంపుటి : 06 / సంచిక : 2 / సెప్టెంబర్ - 2018 / అసోసియేట్ ఎడిటర్ : సి.హెచ్. భాస్కర్ రెడ్డి / వెల : అమూల్యం

## 'సుస్థిర'తకు చేయూత నిచ్చే 'సమాచారం'



ఎప్పుడు మంచి 'జోష్'లో ఉండే విశాల్ వారం నుండి కాస్త మూడీగా వున్నాడు. ఎంట్రా విషయం అని ఫ్రెండ్ కార్తీక్ ఆత్మీయంగా అడిగాడు ఎంతకీ సమాధానం చెప్పని విశాల్‌ను అరే! సమాచారం చెప్పకుండా నీలో నీవే సంఘర్షణ పడితే పరిష్కారం దొరుకుతుందా అంటూ కాస్త ఘాటుగానే అడిగాడు కార్తీక్. అప్పుడు నోరు విప్పాడు విశాల్.. ఏం లేదురా! ఈ మధ్య ఆరోగ్యం సరిగాలేదు. లేనిపోని అనుమానాలు.. అపోహలు ఎక్కువౌతున్నాయి. ఆరోగ్య సమస్యలపై కనీసం పరిజ్ఞానం కూడా లేదు అన్నాడు. ఓర్నీ ఇదంట్రా నీ "మూడ్ ఆఫ్"కు కారణం అంటూ.. తనతో పాటే ఇంటికి తీసుకువెళ్ళి నేరుగా రీడింగ్‌రూమ్‌లో కూర్చోబెట్టి... 4 సంచికల వైద్య సమాచార స్రవంతిని తన ముందుంచి చదువమన్నాడు... పూర్తయిన తరువాత కొండంత ధైర్యాన్ని పొందినట్లు, ఆరోగ్య సమస్యల భద్రతపై ఒక "ప్లాట్‌ఫామ్" దొరికినట్లు ఆనందిస్తూ కార్తీక్‌ను అభినందించాడు.

సాధారణ జ్వరం మొదలుకుని, పెద్ద శస్త్రచికిత్సల వరకు శరీరంలోని అవయవాలు వాటి ద్వారా ఎదురయ్యే సమస్యలకు సీనియర్ వైద్యుల సూచనలు, తీసుకొనవలసిన జాగ్రత్తలు - పాటించవలసిన నియమాల సమాచారాన్ని "వైద నారాయణం" అనే పత్రిక ద్వారా ప్రతి నెలా జన బాహుళ్యంలోకి తీసికొనివచ్చి. పాఠకులలో విస్తృతంగా అవగాహన కల్పిస్తున్న వైద్యనారాయణం పత్రిక 6వ వసంతంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా సీమ, కోస్తా జిల్లాలలో ప్రముఖుల ప్రశంసలు.

**5వ వార్షికోత్సవ సంబరాలు**



ఐదు వసంతాలు పూర్తి చేసుకుని ఆరవ వసంతంలోకి అడుగు పెడుతున్న వైద్య నారాయణం మాస పత్రిక కు నా శుభాకాంక్షలు, జబ్బుల గురించి, వాటి లక్షణాల గురించి, అత్యాధునిక పరికరాల గురించి, వివరిస్తున్న తీరు చాలా బాగుంది. సామాన్యులకు సైతం అర్థమయ్యే రీతిలో చక్కగా వివరిస్తున్నారు. ఇందు వలన సామాన్య ప్రజలు జబ్బుల పట్ల మరింత అవగాహన పెంచుకుంటున్నారు. ఉచితంగా ఎన్నో వైద్య సేవలు అందిస్తున్న నారాయణ హాస్పిటల్ వారు అమూల్యమైన ఈ పత్రికను సైతం ఉచితంగా అందించడం అభినందనీయం. ఈ వైద్య నారాయణం మాస పత్రిక మరెన్నో వసంతాలు జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

**డా॥ హెచ్.కె. వాసుదేవనాయుడు**
జిల్లా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు, తిరుపతి.



వైద్య నారాయణం పత్రికలో ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తల గురించి చక్కగా అవగాహన పెంచుతున్నారు. దీనిని రాష్ట్ర ప్రజలకు మరింత చేరువ చేసి ఇంకా మెరుగైన సమాచారంతో మున్ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఈ సందర్భంగా ఐదు వసంతాలు పూర్తి చేసుకుని ఆరవ వసంతంలోకి అడుగుపెడుతున్న వైద్య నారాయణంకు ముందుగా నా శుభాకాంక్షలు... ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలలో గాయపడి హాస్పిటల్‌కు వచ్చు క్షతగాత్రులకు మంచి వైద్య సేవలందిస్తూ... ప్రమాదం వలన వారు జీవితంలో ఏమి కోల్పోవలసి వస్తుందో చెబుతూ... దానిని పత్రికాముఖంగా తెలియజేస్తున్నందుకు చాలా సంతోషం ఈ విధానం వలన రోడ్డు ప్రమాదాల తీవ్రతను చాలా వరకు తగ్గించినవారౌతున్నారు. మొత్తంగా వైద్యనారాయణం ఆరోగ్య భద్రతలో కీలక పాత్ర పోషిస్తూ... పట్టణ గ్రామీణ ప్రాంత వాసులకు ఒక గైడులా వ్యవహరిస్తుంది. దీనిని ఉచితంగా అందిస్తున్న యాజమాన్యానికి నా అభినందనలు.

**ఎన్. శివరామ ప్రసాద్**
డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్, శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా.



నారాయణ హాస్పిటల్ వారు అందిస్తున్న అనేక ఉచిత పథకాల గురించి చక్కగా వైద్య నారాయణం పత్రిక ద్వారా తెలియజేస్తున్నారు. ఇది సామాన్య ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుంది, శస్త్రచికిత్సలలో వస్తున్న అధునాతన పద్ధతుల గురించి ఎప్పటికప్పుడు తెలియజేస్తున్నారు. నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు అధునాతన పరికరాలను అందుబాటులో ఉంచి వాటి గురించి తెలియజేయడం చాలా బాగుంది. ఐదు వసంతాలు పూర్తి చేసుకుని ఆరవ వసంతంలోకి అడుగుపెడుతున్న వైద్య నారాయణం మరెన్నో వసంతాలు జరుపుకోవాలని ఆశిస్తున్నాను. ఆల్ ది బెస్ట్ వైద్య నారాయణం.

**డా॥ వి. జనార్ధన్**
జిల్లా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు వై.ఎస్.ఆర్. కడప జిల్లా.



వైద్య నారాయణం మాస పత్రికను జిల్లాలోని అన్ని గ్రంథాలయాలకు ఉచితంగా అందిస్తున్నందుకు ముందుగా నారాయణ వైద్య విద్యాసంస్థల ఫౌండర్ చైర్మన్, గౌరవ రాష్ట్ర మంత్రి వర్యులు డా॥ పొంగూరు నారాయణ గారికి నా ధన్యవాదాలు. క్రమం తప్పకుండా ప్రతి నెల అందిస్తున్న పత్రికలో శారీరక సమస్యలు వాటి నివారణకు మార్గాలు తెలియజేయడం వల్ల మండల కేంద్రంలో గల గ్రంథాలయాలకు వచ్చు ప్రజలకు ఇది ఎంతో ఉపయుక్తంగా వుంటుంది. నేటి బిజీ జీవితంలో మనిషి ఎంతో ఒత్తిడికి లోనై తమకు తాముగా ఎన్నో జబ్బులను కొని తెచ్చుకుంటున్నారు. తమ హాస్పిటల్ ద్వారా ఎన్నో అద్భుతమైన వైద్య సేవాపథకాలను ప్రజలకు అందిస్తూ మన్ననలు పొందుతూ... ప్రజలను చైతన్య వంతులను చేస్తున్న ఈ వైద్య నారాయణం మాస పత్రిక ఆరవ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా నా శుభాకాంక్షలు.

**కిలారి వెంకటస్వామినాయుడు**
జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, నెల్లూరు జిల్లా



వైద్య నారాయణం పత్రిక చాలా బాగుంది. ముఖ్యంగా తెలుసుకుందాం, ప్రశ్నకు సమాధానం వంటి శీర్షికల వలన జబ్బుల పట్ల అవగాహన తోపాటు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి చక్కగా వివరిస్తూ సామాన్య ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన పెంచుతూ. ఈ పత్రికను ఉచితంగా అందించడం అభినందనీయం. గత ఐదు సంవత్సరాలుగా వైద్య సంబంధిత ఎన్నో మంచి విషయాలను తెలియజేస్తూ ఆరవ వసంతంలోకి అడుగుపెడుతున్న వైద్య నారాయణం కు నా అభినందనలు. ఇంకా మరింత మెరుగైన వైద్య సమాచారాన్నందిస్తూ మరెన్నో వసంతాలు జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ... హాస్పిటల్ యాజమాన్యానికి, నా ప్రత్యేక అభినందనలు.

**డా॥ కె. ఉదయ్ కుమార్**
జిల్లా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు
శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా



వైద్యనారాయణం... వైద్యపరంగా వస్తున్న అధునాతన పద్ధతులను ఎప్పటికప్పుడు తెలియజేయడం వలన ఆరోగ్య సమస్యలను అధిగమించేందుకు ఈ పత్రిక తోడ్పాటు నందిస్తుంది. ఇందులో వస్తున్న శీర్షికలు చాలా బాగున్నాయి. వ్యాధుల గురించి చక్కగా తెలియజేస్తున్నారు. అలాగే వ్యాధుల బారిన పడకుండా అవలంబించే పద్ధతులను సూచిస్తూ వాటి నివారణ మార్గాలను తెలుపుతున్నారు. ఎంతో విలువైన సమాచారాన్ని ఈ పత్రిక ద్వారా ఉచితంగా అందిస్తూ... ఆరోగ్యసమస్యలపై అవగాహన పెంచుకొనేందుకు చక్కటి మార్గదర్శిలా వైద్యనారాయణం ఉపయోగపడుతుందనడంలో ఎటువంటి సందేహం లేదు సమాజానికి 6వ వసంతంలో అడుగుపెడుతున్న ఈ పత్రికకు ఎ.పి.ఎన్.జి.ఒ.స్ అసోసియేషన్ తరపున శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము.

**సిహెచ్.వి.ఆర్.సి. శేఖర్ రావు,** ప్రెసిడెంట్
ఎ.పి.ఎన్.జి.ఒ.స్ అసోసియేషన్, నెల్లూరు జిల్లా



2వ పేజీలో... పెరోటిడ్ గ్రంథి - కణితులు కొత్తబలగం
3వ పేజీలో... తెలుసుకుందాం... సీజనల్ వ్యాధులు
4వ పేజీలో... గుండెను కాపాడుకుందాం ప్రముఖుల ప్రశంసలు
5వ పేజీలో... ప్రశ్నా - సమాధానం హలో డాక్టర్
6వ పేజీలో... సంక్షిప్త సమాచారం

# పెరోటిడ్ గ్రంధి - కణితలు

మన శరీరంలో తల, మెడ భాగంలో వచ్చే కణితులలో (ట్యూమర్స్) 6% కణితులు లాలాజల గ్రంధులలో (Salivary glands) వస్తాయి. ఈ లాలాజల గ్రంధులలో ముఖ్యమైనవి మూడు గ్రంధులు అవి పెరోటిడ్ (Perotid), సబ్‌మాన్డిబ్యూలర్ (Submandibular), సబ్ లింగ్యువల్ (Sublingual) గ్రంధులు.

ఈ లాలాజల గ్రంధుల కణితులలో ఎక్కువ శాతం పెరోటిడ్ గ్రంధిలో వస్తాయి. ఈ పెరోటిడ్





నుండి పోవును. ఎక్కువ శాతం పెరోటిడ్ కణితులు ఈ నరము పై భాగమున గ్రంధిలోనే వచ్చును. కొంత మందిలో నరము క్రింద భాగములో వచ్చును.

ఈ పెరోటిడ్ కణితి వచ్చినవారికి చెవి క్రింది భాగమున, చెంపపైన వాపు కనిపించును. ఈ కణితి (క్యాన్సర్) ముఖ నరమునకు వ్యాపించినచో ముఖ కవళికలు లోపించడము, కనురెప్ప మూయలేక పోవడము వంటి లక్షణాలు (ఫేషియల్ పాల్సి) కలుగును.

**వ్యాధి నిర్ధారణ :** పెరోటిడ్ సంబంధిత లక్షణాలు ఉన్న వారికి అల్ట్రాసౌండ్ స్కానింగ్, సూది పరీక్ష (FNAC) చేయడం ద్వారా కణితి

శస్త్రచికిత్స చేయవలెను. దీనిని సూపర్ ఫేషియల్ పెరోటిడెక్టమి అంటారు.

నరము దెబ్బతినకుండా శస్త్ర చికిత్స చేయుటకు ఎంతో నైపుణ్యం కలిగిన శస్త్రచికిత్సా నిపుణులు, పరికరాలు అవసరం ఈ రెండు సదుపాయాలు నారాయణ ఆసుపత్రిలోని జనరల్ సర్జరీ విభాగంలో అందుబాటులో కలవు అందువల్లనే ఇటువంటి శస్త్రచికిత్సలు కనీసం వారానికి రెండు చొప్పున విజయవంతంగా నారాయణ హాస్పిటల్ లోని జనరల్ సర్జరీ విభాగంలో జరుగుచున్నవి.



డా|| వి. మహిధర్ రెడ్డి
అసోసియేట్ ప్రొఫెసర్
జనరల్ సర్జన్
నారాయణ హాస్పిటల్

# ముక్కు శస్త్రచికిత్స విజయవంతం

నెల్లూరు కు చెందిన చాందిని(25) అనే మహిళ గత ఐదు సంవత్సరాలుగా కుడి ముక్కు నుండి చెడు వాసనతో కూడిన చీము రావడం, అనే సమస్యతో బాధపడుతూ నగరంలోని అనేక ఆసుపత్రులనందు చూపించుకుని నయం కాకపోవడంతో నారాయణ హాస్పిటల్‌లోని చెవి, ముక్కు, గొంతు వ్యాధుల చికిత్సా విభాగంలోని డా|| రమేష్‌బాబు గారిని సంప్రదించింది. డాక్టర్ రమేష్ బాబు గారు ఆమెకు నాజల్ ఎండోస్కోపి, సీటీస్కాన్-పిఎన్ఎస్ పరీక్ష నిర్వహించారు. ముక్కు మధ్యలో చాలా కాలం నుండి ఒక చిన్న రాయి (స్టోన్) ఉండిపోవడం వలన ఈ సమస్య వచ్చిందని నిర్ధారించారు. అనంతరం ఎండోస్కోపి ద్వారా ఎటువంటి కుట్టు, కోత లేకుండా రాయిని చిన్న ముక్కలుగా విడగొట్టి, పూర్తిగా విజయవంతంగా తీసివేయడంతో ఆ మహిళకు ఉన్న సమస్య తొలగిపోయింది.

నెల్లూరు జిల్లా ఆత్మకూరు కు చెందిన కావ్య(2) అనే పాప పొరపాటున బంగారపు కమ్మ (స్టడ్) ను ముక్కులో పెట్టుకోవడంతో అది పాపను ఇబ్బంది పెడుతుందనే సమస్యతో నారాయణ హాస్పిటల్‌లోని చెవి, ముక్కు, గొంతు వ్యాధుల చికిత్సా విభాగంలోని డా|| రమేష్ బాబు గారిని సంప్రదించారు. పాప కమ్మను తీసేందుకు సహకరించకపోవడంతో చిన్న మత్తు (షార్ట్ జనరల్ అనస్థీషియా) లో విజయవంతంగా బయటకు తీసి పాపకు ఉపశమనం కలిగించారు. ఈ సందర్భంగా డా|| రమేష్ బాబు గారు మాట్లాడుతూ చిన్నపిల్లలు, పెద్దల విషయంలో ఒక ముక్కు నుండి దీర్ఘకాలంగా చీము, చెడు వాసన వస్తుంటే తప్పకుండా దాన్ని ఎండోస్కోపి మరియు సీటీస్కాన్ ద్వారా కారణం నిర్ధారించాల్సిన అవసరం చాలా ఉందని వివరించారు. ఇటువంటి సమస్యలు ముఖ్యంగా రెండు రకాలుగా ఉంటాయని, మొదటిది ఏదైనా వస్తువులు, పదార్ధాలు దీర్ఘకాలంగా ముక్కులో ఉండిపోవడం వలన, రెండవది చెడు కండలు (క్యాన్సర్) మరియు ఫంగల్ ఇన్ఫెక్షన్స్ వల్ల వస్తుందని తెలిపారు. కాబట్టి ఇటువంటి సమస్య త్వరగా నిర్ధారించటం వల్ల ఫలితాలు బాగుంటాయని వివరించారు. నారాయణ హాస్పిటల్ లోని చెవి, ముక్కు, గొంతు వ్యాధుల చికిత్సా విభాగంలో పూర్తిస్థాయిలో అధునాతన పరికరాలు, సదుపాయాలు, చికిత్స చేసేందుకు అందుబాటులో ఉన్నాయని, ఆయన తెలిపారు. ఈ సందర్భంగా చికిత్సను తక్కువ ఖర్చులో అందించడంలో సహకరించిన హాస్పిటల్ యాజమాన్యానికి, ఇన్‌ఛార్జి మెడికల్ సూపరింటెండెంట్ డా|| ఎన్. సతీష్ గారికి, అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్ డా|| బిజురవీంధ్రన్ గార్లకు ఆయన ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

తమకు అతి తక్కువ ఖర్చుతో చికిత్స నిర్వహించి, బాధనుండి విముక్తులను చేసినందుకు చాందిని మరియు కావ్య కుటుంబ సభ్యులు నారాయణ హాస్పిటల్ యాజమాన్యానికి, చికిత్స అందించిన డా|| రమేష్‌బాబులకు తమ కృతజ్ఞతలు తెలిపారు.



డా|| రమేష్ బాబు
అసిస్టెంట్ ప్రొఫెసర్
చెవి, ముక్కు, గొంతు వ్యాధుల చికిత్సా విభాగం
నారాయణ హాస్పిటల్

## కొత్త బలగం...!

**సవరణ**

గత సంచికలో డాక్టర్ల ఫోటోలు పొరపాటున తప్పుగా ప్రచురితమైనవి. అసౌకర్యానికి చింతిస్తున్నాము, సవరణ చేసిన ప్రకారం ఈ క్రింది విధముగా చదువుకొనగలరు.



డా|| జెడ్. సిద్దూ నిఖిత్
సీనియర్ రెసిడెంట్
జనరల్ మెడిసిన్ విభాగం



డా|| ఎమ్. హేమంత్ కుమార్
సీనియర్ రెసిడెంట్
రేడియాలజి విభాగం



డా|| గంటా వి. నళిని కుమారి
సీనియర్ రెసిడెంట్
అనస్థీషియా విభాగం



డా|| ఎన్. జయసాయి సుజిత్ రెడ్డి
సీనియర్ రెసిడెంట్
జనరల్ మెడిసిన్ విభాగం

## కొత్త బలగం...!

వివిధ ప్రాంతాలనుండి పలు ఆరోగ్య సమస్యలతో వచ్చు వ్యాధి గ్రస్తులకు వైద్య చికిత్సలందించి ఆరోగ్యంగా జీవించేలా... మానసికంగా ఎదిగేలా సంసిద్ధం చేసే నిపుణులైన వైద్య బృందం నారాయణ సొంతం. అదే సంకల్పబలంతో మరెన్నో పరిపుష్టమైన వైద్యసేవలు అందించేందుకు ఆరోగ్యవంతులుగా నిపిపేందుకు విచ్చేసిన వైద్య నిపుణులకు శుభాకాంక్షలు..



డా|| సర్వేపల్లి స్కందహర్షిత
అసిస్టెంట్ ప్రొఫెసర్
కంటి వ్యాధుల చికిత్సా విభాగం



డా|| ఎ. జాహ్నవి
అసిస్టెంట్ ప్రొఫెసర్
జనరల్ సర్జరీ విభాగం



డా|| జి. శశాంక్
సీనియర్ రెసిడెంట్
జనరల్ సర్జరీ విభాగం



డా|| ముఖరబ్ అలీ ఖాన్
సీనియర్ రెసిడెంట్
జనరల్ సర్జరీ విభాగం



డా|| బి. హైందవి
సీనియర్ రెసిడెంట్
కాన్పులు మరియు గర్భకోశ వ్యాధుల చికిత్సా విభాగం



డా|| బిరదవోలు సుస్మిత
సీనియర్ రెసిడెంట్
కాన్పులు మరియు గర్భకోశ వ్యాధుల చికిత్సా విభాగం



డా|| కె. రాహుల్ బాబు
సీనియర్ రెసిడెంట్
చెవి, ముక్కు మరియు గొంతు వ్యాధుల చికిత్సా విభాగం



డా|| రవి భరత్
సీనియర్ రెసిడెంట్
కీళ్లు, ఎముకల వ్యాధుల చికిత్సా విభాగం



డా|| బి. పెంచలయ్య
సీనియర్ రెసిడెంట్
అనస్థీషియా విభాగం



డా|| ఎమ్. తులసి
సీనియర్ రెసిడెంట్
అనస్థీషియా విభాగం



డా|| ఎమ్. అనిత
అసిస్టెంట్ ప్రొఫెసర్
బ్లడ్ బ్యాంక్

తెలుసుకుందాం..!

# సీజనల్ వ్యాధుల నుండి

## బయట పడుదాం..! బలోపేతంగా మారుదాం...




- ఈ సీజన్‌లో తుమ్ములు, జలుబు, దగ్గు, గొంతునొప్పి, ఫ్లూజ్వరాలు వంటి వైరల్ ఇన్ఫెక్షన్‌లు వచ్చే అవకాశం ఉంది.
- దోమలు తెచ్చే ముప్పే ఈ డెంగీ జ్వరాలు.
- దోమ కుట్టిన 2 నుండి 7 రోజుల మధ్యలో డెంగీ లక్షణాలు కనబడొచ్చు.



డా|| ఖ్వాజా ఉబేదుల్లా
అసిస్టెంట్ ప్రొఫెసర్
జనరల్ మెడిసన్ విభాగం
నారాయణ హాస్పిటల్

ఈ సీజన్లో జలుబు, దగ్గు వంటివి ప్రధానంగా వైరస్‌ల కారణంగా వచ్చే సమస్యలు. ఇవి చాలా వరకూ వాటంతటవే తగ్గిపోతాయి.. ఈ సమయంలో జలుబు, ముక్కు దిబ్బడ, ఒళ్లునొప్పులు వంటివి ఎక్కువగా ఉంటే అవి తగ్గేందుకు ఉపశమన ఔషధాలు తీసుకోవచ్చు. జ్వరం ఎక్కువగా ఉంటే తడిబట్టతో ఒళ్లు తుడుచుకోవడంతోపాటు ప్యారాసిట్‌మాల్ వంటి మాత్రలు వేసుకోవాలి. ముఖ్యంగా నీరు, ద్రవాహారం ఎక్కువగా తాగాలి. లంఖణం ఉండాల్సిన పనిలేదు. తేలికగా జీర్ణమయ్యే ఆహారం ఏదైనా తీసుకోవచ్చు. లక్షణాలు తీవ్రంగా ఉంటే మాత్రం వైద్యులను సంప్రదించడం అవసరం.

### టైఫాయిడ్

టైఫాయిడ్ ప్రధానంగా కలుషిత ఆహారం, నీటి ద్వారా వ్యాపించే సమస్య. దీనికి 'సాల్మోనెల్లా టైఫీ' అనే బ్యాక్టీరియా ద్వారా వస్తుంది. ఈ బ్యాక్టీరియా మనుషుల్లోనే నివసిస్తుంది. టైఫాయిడ్ బారినపడినవారు, దాన్నుంచి కోలుకుంటున్నవారి రక్తం, పేగుల్లో ఇది ఉంటుంది. వారు మల విసర్జన చేసినప్పుడు ఇది బయటకు వస్తుంది. ఈ సాల్మోనెల్లా టైఫి బ్యాక్టీరియాతో కలుషితమైన ఆహార పదార్థాలు, పానీయాలు తీసుకుంటే ఇతరులకు టైఫాయిడ్ జ్వరం వస్తుంది. మురుగునీటితో తాగునీరు కలుషితమయ్యే ప్రాంతాల్లో టైఫాయిడ్ అధికంగా కనిపిస్తుంది టైఫాయిడ్ నిర్ధారణ అయితే పూర్తి కోర్సు యాంటీబయాటిక్స్ తప్పకుండా వాడాలి. మధ్యలో మానేస్తే టైఫాయిడ్ తిరగబెడుతుంది. ఇతరులకు వ్యాపించే ప్రమాదమూ ఉంది.

**లక్షణాలు :** విడవకుండా జ్వరం రావటం, సాధారణంగా జ్వరం 103 నుంచి 104 డిగ్రీల వరకూ ఉంటుంది, కొద్దిగా వాంతులు, విరేచనాలు, ఆకలి మందగించడం, కడుపునొప్పి, ఒళ్లునొప్పులు, నీరసం

**రాకుండా ఉండాలంటే ? :** కలుషితమైన ఆహారం, నీటికి దూరంగా ఉండాలి, ఆహారం తీసుకునే ముందు, మలమూత్ర విసర్జన తర్వాత చేతులను శుభ్రంగా కడుక్కోవాలి, రోడ్ల పక్కన అమ్మే తినుబండారాలు, పానీయాల జోలికి వెళ్లకపోవడం మంచిది, అప్పుడే వండిన ఆహారాన్ని తినటం, కాచి చల్లార్చిన నీటిని తాగటం ఉత్తమం. టైఫాయిడ్ జ్వరం బారిన పడకుండా టీకాలు కూడా వేయించుకోవచ్చు.

**వర్షాకాలంలో ఏం జరుగుతుంది?**

విజృంభించే వైరస్ : వాతావరణ ఉష్ణోగ్రతల్లో ఒక్కసారిగా వచ్చే మార్పుల కారణంగా కొన్ని రకాల వైరస్‌లు, సూక్ష్మక్రిములు విజృంభిస్తాయి, ఫలితంగా ఈ సమయంలో తుమ్ములు, జలుబు, దగ్గు, గొంతునొప్పి, ఫ్లూజ్వరాలు వంటి వైరల్ ఇన్ఫెక్షన్‌లు పెరిగే అవకాశం ఎక్కువ.

**నీరు కలుషితం :** వర్షాల కారణంగా మనం తాగే నీరూ కలుషితమవుతుంది. ఫలితంగా కడుపునొప్పి, వాంతులు, నీళ్ల విరేచనాలు, కామెర్లు, టైఫాయిడ్ జ్వరాలు వంటివి పెరుగుతాయి.

**దోమల సంత :** వర్షపునీరు నిల్వ ఉండి.... పరిసరాల్లో దోమల సంతతి అనూహ్యంగా పెరిగిపోతుంది. ఫలితంగా దోమకాటు మూలంగా వ్యాపించే డెంగీ, మలేరియా వంటి సమస్యలూ పెరుగుతాయి. అయితే వీటిపై అవగాహన పెంచుకుని తగు జాగ్రత్తలు తీసుకుంటే వీటన్నింటిని నివారించుకునే వీలుంది.

### డెంగీ

దోమలు తెచ్చే ముప్పు ఈ డెంగీ జ్వరాలు. అన్ని చోట్లా విపరీతమైన జనసాంద్రత, పారిశుద్యలోపం, సరైన డ్రైనేజి వ్యవస్థ లేకపోవటం, ఇంటి పరిసరాల్లో పరిశుభ్రత లోపించడం.... ఇవన్నీ డెంగీ ముప్పు తెచ్చిపెట్టే దోమ సంతతి పెరిగేందుకు అనువైన పరిస్థితులే ఈ దోమ కాటు ద్వారా డెంగీ జ్వర కారకమైన ప్లావి వైరస్ వ్యాప్తి చెందుతుంది. ఈ దోమలకు చాలా ప్రత్యేకతలున్నాయి. ఇవి ఎక్కువగా పగటిపూట కుడుతాయి. ఎక్కువగా కాళ్లు, చేతుల వంటి భాగాల మీద కుడుతాయి. ఇవి స్వచ్ఛమైన నీటిలో పెరుగుతాయి. ఈ దోమ కుట్టిన తర్వాత రెండు నుంచి ఏడు రోజుల మధ్యలో డెంగీ లక్షణాలు కనబడొచ్చు.

**లక్షణాలు :** అకస్మాత్తుగా వణుకుతో జ్వరం రావటం, 101 నుంచి 104 డిగ్రీల వరకు జ్వరం ఉండొచ్చు. తీవ్రమైన తలనొప్పి, ఒళ్లునొప్పుల తోపాటు కండరాలు, కీళ్లనొప్పులు ఎక్కువగా ఉంటాయి. ఒక్కోసారి వెలుతురు చూడటం కూడా కష్టం కావొచ్చు. బలహీనత, నోరు చేదు, ఆకలి మందగించడం, కొన్నిసార్లు వాంతులు కూడా అవుతాయి. కొంతమందిలో ఛాతి మీద, వీపు మీద ఎర్రటి చిన్న చిన్న మచ్చలు రావచ్చు. సాధారణంగా జ్వరం వారం పాటు ఉంటుంది. కొన్ని కేసుల్లో ఎక్కువ కాలం కూడా ఉండొచ్చు. కొంతమందిలో మొదటి రెండు రోజులు జ్వరం వచ్చి పూర్తిగా తగ్గి మళ్లీ వచ్చే అవకాశం ఉంది. రెండోసారి వచ్చినపుడు ఇది తీవ్రరూపం దాల్చే అవకాశాలు ఎక్కువ. డెంగీ తీవ్ర రూపమైన డెంగీ హెమరేజ్ ఫీవర్‌లో రక్తంలో ప్లేట్‌లెట్ కణాల సంఖ్య గణనీయంగా తగ్గిపోతుంది. శరీరం మీద రక్తపు మచ్చలు రావొచ్చు. కొంత మందిలో ముక్కు, పళ్లచిగుళ్ల నుంచి రక్తం కారొచ్చు. రక్తపు వాంతులు, నల్లని విరేచనాలు కూడా అవ్వొచ్చు. డెంగీ షాక్ సిండ్రోమ్‌లో... హెమరేజిక్ ఫీవర్‌లో కనిపించే లక్షణాలన్నీ ఉంటాయి. రోగి నాడి కొట్టుకోవడం, రక్తపోటు తగ్గిపోతుంది. ఒళ్లు చల్లబడటం, బాగా చెమట పట్టటం, అస్థిమితం, ఒక్కోసారి అపస్మారక స్థితిలోకి వెళ్లే ప్రమాదం ఉంది. ఇవి తీవ్రమైన రకాలు కాబట్టి అసలు డెంగీ జ్వరం రాకుండా చూసుకోవడం అత్యుత్తమం.

**రాకుండా ఉండాలంటే ?**

పరిసరాల్లో ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా..... శుభ్రంగా ఉంచుకోవాలి. దోమలు పెరగకుండా చూసుకోవాలి. ముఖ్యంగా పగటి పూట దోమల బారిన పడకుండా జాగ్రత్త తీసుకోవాలి. పిల్లల విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలి. పొడవు చేతుల చొక్కాలు, ప్యాంట్లు వేయటం మంచిది. క్లాసు రూముల్లో, ప్రయాణాల్లో దోమలు కుట్టకుండా చూసుకోవాలి.

### మలేరియా

ఒకప్పుడు మలేరియా అంటే తీవ్రమైన చలితో, ఎక్కువగా సాయంత్రంపూట వచ్చే జ్వరమని భావించేవారు కానీ క్రమేపి ఈ జ్వరం లక్షణాల్లో తేడాలు వస్తున్నాయి. ఈ మలేరియా.... ప్లాస్మోడియం జాతి సూక్ష్మ క్రిముల మూలంగా వస్తుంది. ఈ సూక్ష్మక్రిమి ఎనాఫిలస్ దోమ కాటు ద్వారా మనుషులకు వ్యాపిస్తుంది. ఈ సూక్ష్మ క్రిముల్లో నాలుగు రకాలున్నాయి. వీటిలో ప్లాస్మోడియం, ఫాల్సిఫారమ్ చాలా ప్రమాదకరమైంది. మలేరియా మరణాలకు చాలా వరకూ ఈ వైరస్ కారణమవుతుంది. దోమ కుట్టుడం ద్వారా రక్తంలోకి ప్రవేశించిన సూక్ష్మ క్రిములు కాలేయాన్ని చేరుకుంటాయి. అనంతరం కాలేయంలోని కణాల్లోకి చొచ్చుకెళ్లి సంతానాన్ని వృద్ధి చేస్తాయి. అక్కడ్నుంచి రక్తప్రసరణలో కలిసి మలేరియా దాడి చేయుడానికి దోహదం చేస్తాయి.

**లక్షణాలు :** తొలిదశలో తలనొప్పి, నీరసం, కండరాల నొప్పి, కడుపులో అసౌకర్యం వంటివి కనిపిస్తాయి. తర్వాత రోజు విడిచి రోజు జ్వరం వస్తూ పోతుంటుంది. చలితో వణకటం, దుప్పట్లు కప్పితే కొంతసేపటికే చెమటతో తడిసోయి ఒళ్లంతా చల్లబడుతుంది. అనీమియా, కొందరిలో ప్లీహం కాస్త పెద్దగా అవటం ఉంటుంది. సెరిబ్రల్ మలేరియా ప్రాణాంతకమైంది. ఇందులో నాడీ వ్యవస్థ తీవ్రంగా ప్రభావితమవుతుంది. కొన్ని సార్లు మూత్రపిండాల వైఫల్యం కూడా కనబడుతుంది.


**రాకుండా ఉండాలంటే:** చేతులు కాళ్లను కప్పి ఉండేలా దుస్తులను ధరించాలి. దోమల బారినపడకుండా చూసుకోవాలి, కిటికీలకు తప్పకుండా మెష్‌లను అమర్చుకోవాలి, ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్త పడాలి, ఖాళీ పాత్రలు, వాడకుండా ఉన్న ఎయిర్ కూలర్ల వంటి వాటిలో నీరు లేకుండా చూసుకోవాలి, పరిసరాల్లోని ఖాళీ డ్రమ్ముల వంటి వాటిని బోర్లించాలి. టెంకాయ చిప్పలు, పాత టైర్లు వంటి వాటిని దూరంగా పారేయాలి. మలేరియా ప్రబలిన ప్రాంతాలకు వెళ్లాల్సివస్తే వైద్యుడిని సంప్రదించి యాంటీ మలేరియా మందులు వేసుకోవాలి. ఇలాంటి చోట్లకు గర్భిణులు వెళ్లకపోవడమే మంచిది.



### నీళ్ల విరేచనాలు

బ్యాక్టీరియా, వైరల్, పరాన్న జీవుల ఇన్‌ఫెక్షన్ల మూలంగా నీళ్ల విరేచనాలు (డయేరియా) వస్తాయి. రోజుకి మూడు అంతకన్నా ఎక్కువసార్లు నీళ్ల విరేచనాలు అవుతుంటే డయేరియాగా భావించవచ్చు. సాధారణంగా ఇది రెండు మూడు రోజుల వరకూ ఉండి దానంతట అదే తగ్గిపోతుంది. అయితే దీంతో ఒంట్లో నీటి శాతం తగ్గిపోయే ప్రమాదం ఉంది కాబట్టి వాంతులు విరేచనాలతో బాధపడే వారికి ఒంట్లో నీరు తగ్గకుండా చూసుకోవడం చాలా ముఖ్యం. వాంతులు, విరేచనాలతో ఒంట్లో నీటితోపాటు ముఖ్యమైన లవణాలు కూడా బయటకు పోతాయి. వాటిని ఎప్పటికప్పుడు భర్తీ చేయకపోతే 'డీ హైడ్రేషన్' కు దారితీస్తుంది. ఇలాంటి సమయాల్లో కొందరికి సెలైన్ పెట్టాల్సిన అవసరం కూడా ఏర్పడుతుంది. అందువల్ల పరిస్థితి ముదరకుండా వాంతులు విరేచనాలు అవుతుంటే 'ఓఆర్ఎస్' ను అరగ్లాసు నీటిలో కలిపి తీసుకోవాలి. మరీ ఇబ్బందిగా ఉంటే వైద్యుని సంప్రదించి చికిత్స తీసుకోవడం మంచిది.

వరల్డ్ హార్ట్‌డే సందర్భంగా గుండె సమస్యలపై ప్రత్యేక కథనం




# "గుండె"ను కాపాడుకుందా ఇలా..!!





డా॥ లక్ష్మీశ్రీనివాస్
ఇంటర్ వెన్షనల్ కార్డియాలజిస్ట్
గుండె వ్యాధుల చికిత్సా విభాగం

చిన్న వయసులోనే గుండె పోటుకు గురైన వారసత్వ చరిత్ర ఉన్న వారు ఎప్పటికప్పుడు కొలెస్ట్రాల్ పరీక్షలు చేయించుకుంటూ కొలెస్ట్రాల్ ను నియంత్రించే చర్యలు చేపట్టాలి. కొలెస్ట్రాల్ పెరగడం అన్నది ఆ వ్యక్తి లావుగా ఉన్నాడా సన్నగా ఉన్నాడా అన్నది ముఖ్యం కాదు. లావుగా ఉన్న వారిలో కొలెస్ట్రాల్ నార్మల్‌గానే ఉండవచ్చు. సన్నగా ఉన్న వారిలో చాలా ఎక్కువగానూ ఉండవచ్చు. ఇవన్నీ రక్తపరీక్షల్లో తేలవలసిందే తప్ప శరీరం బరువు ఆధారంగా మాత్రం కాదు.

కాకపోతే లావుగా ఉన్న వారిలో కాస్త ఎక్కువ మందిలో ఈ సమస్య ఉండవచ్చు. కుటుంబ చరిత్ర ఉన్న వారు చిన్న వయసు నుంచే కొలెస్ట్రాల్ పరీక్షలు చేయించుకుంటూ ఉండడం ముఖ్యం. తీవ్రతను బట్టి ఆహార నియమాలు పాటించడం కానీ, కొన్ని మందులు వేసుకోవడం ద్వారా గానీ కొలెస్ట్రాల్ ను నియంత్రణలో ఉంచవచ్చు. అలాగే గుండెపోటు రావడానికి మధుమేహం ఒక ప్రధాన కారణం. అందుకే ఆ సమస్య ఉన్న వారు వ్యాధిని పూర్తి నియంత్రణలో ఉంచుకోవడం తప్పనిసరి. రోజూ మందులు క్రమం తప్పకుండా వాడుతూ కనీసం ప్రతి మూడు మాసాలకు ఒకసారి డాక్టర్‌ను సంప్రదిస్తుంటే ఈ సమస్య నుంచి సురక్షితంగా బయట పడవచ్చు.

నిజానికి పురుషులతో పోలిస్తే స్త్రీలలో గుండెపోటు తక్కువే అయితే మధ్య వయసు వచ్చాక పురుషులతో సమానంగా వీరూ గుండెపోట్లకు గురవుతారు. సహజంగా స్త్రీలలో ఉండే ఈస్ట్రోజెన్, ప్రొజెస్టిరాన్ హార్మోన్‌ల వల్ల రక్తనాళాల్లో కొలెస్ట్రాల్ నిలిచిపోవడం అన్నది చాలా తక్కువ. కాకపోతే మెనోపాజ్ తరువాత మాత్రం పరిస్థితి మారిపోతుంది. దీనికి తోడు గర్భాశయాన్నీ, అండాశయాన్నీ కూడా తొలగించిన వారిలో పురుషులకు సమానంగా గుండెపోటు వచ్చే అవకాశం ఉంది. అలా అని ఆ హార్మోన్ సప్లిమెంట్‌లను ఇవ్వడం ద్వారా ఈ స్థితిని అరికట్టలేం. గుండె రక్తనాళాల్లో కొలెస్ట్రాల్ పేరుకుపోవడం వల్ల రక్తనాళం మూసుకుపోయి గుండె కండరానికి అవసరమైన రక్తం అందదు. ఈ పేరుకుపోవడం అన్నది నిదానంగా జరిగితే ఆ లక్షణాలు కూడా అంతే నిధానంగా కనబడతాయి. అలా కాకుండా ఏ కారణం గానైనా ఒక్కోసారి ఈ కొలెస్ట్రాల్ చిట్లిపోవచ్చు. సరిగ్గా అదే సమయంలో రక్తం గడ్డకట్టి నాళం పూర్తిగా మూసుకుపోతుంది. అప్పటిదాకా ఏ 70 శాతమో ఉన్న ఆటంకం క్షణాల్లో నూరు శాతంగా మారిపోతుంది. ఆ వెంటనే గుండెపోటు వచ్చేస్తుంది. గుండె వేగం విపరీతంగా పెరిగి పోయి ఆ తరువాత చాలా మందిలో గుండె కొట్టుకోవడం ఆగిపోతుంది. ఈ స్థితి ఏర్పడిన వారిలో సుమారు 50 శాతం మంది ప్రాణాలు కోల్పోవచ్చు. కొలెస్ట్రాల్ చితకడానికి కారణం పూర్తిగా తెలియకపోయినా శారీరక, మానసిక ఒత్తిళ్లు ప్రధాన కారణంగా ఉంటున్నాయి. అందుకే కొవ్వు పదార్థాలు ఉండే ఆహారాన్ని బాగా తగ్గించడం, పొగతాగడం కానీ, పొగాకు సంబంధిత వస్తువులు వాడటం గానీ పూర్తిగా మానుకోవడం ముఖ్యం.

హృదయ స్పందన తగ్గితే : రక్త సరఫరా తగ్గడం వల్ల మెదడుకు తగినంత రక్తం సరఫరా కాదు. శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిగా ఉంటుంది, నాడి చాలా నెమ్మదిగా కొట్టుకుంటుంది.

వేగం పెరిగితే : గుండె దడ వస్తుంది, స్పృహ తప్పడం జరుగుతుంది. తల తిరిగినట్లుగా అనిపిస్తుంది.

చికిత్సా విధానం : గుండె వేగం తగ్గినప్పుడు ఛాతి పైభాగంలో చర్మం కింద 'పేస్ మేకర్' అమర్చి గుండె వేగాన్ని సరిదిద్దుతారు. గుండె వేగం పెరిగినప్పుడు బీటా బ్లాకర్స్ గుండె లయను క్రమబద్దీకరించే మందులు ఇస్తారు.

గుండె లయ తప్పకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు : మధుమేహాన్ని నియంత్రణలో ఉంచుకోవాలి. క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి, బరువు పెరగకుండా చూసుకోవాలి, రక్తపోటును అదుపులో ఉంచుకోవాలి, కొలెస్ట్రాల్ పెరగకుండా చూసుకోవాలి, సమతుల్య ఆహారం తీసుకోవాలి, పొగ తాగటం మానివేయాలి, జీవనశైలిని, అదనపు అలవాట్లను మార్చుకోవాలి.

# ఫలించిన వైద్యం - పక్కాగా జీవితం

నెల్లూరు జిల్లా కోట మండలం వాకాడు కు చెందిన మాబాబి షేక్ (84) సం॥ వయస్సుగల మహిళ కంటిచూపు తగ్గడం, తీవ్రమైన తలనొప్పితో కంటి డాక్టరును సంప్రదించగా, కంటి డాక్టరు పరీక్షించి, కంటి నరం దెబ్బతిన్నదని, దీనికి తలలో గడ్డ కారణమైఉండవచ్చునని, న్యూరోసర్జన్ ను సంప్రదించమని సలహాఇచ్చారు. బెంగుళూరులోని ప్రముఖ న్యూరోసర్జన్ వద్ద చూపించగా డాక్టరు MRIపరీక్ష నిర్వహించి, తలలో క్యాల్సిఫైడ్ మెనింజియోమా అను గడ్డ ఉన్నదని, అది పూర్తిగా రాయిలాగా మారిపోయి కంటి చూపునకు సంబంధించిన ఆప్టిక్ నర్వను మరియు కెరోటిడ్ అను రక్తనాళమును పూర్తిగా కప్పివేసినదని, ఆపరేషన్ అవసరమని, ఆపరేషన్ చేసినా టేబుల్ మీదే ప్రాణం పోయే అవకాశం ఉందని మరియు ఆపరేషన్‌కు లక్షల్లో ఖర్చు అవుతుందని చెప్పారు. ఖచ్చితమై అభిప్రాయం కొరకు నెల్లూరు మరియు చెన్నైలోని పలువురు డాక్టర్లను సంప్రదించగా వారు కూడా అదే సమాధానం చెప్పడంతో కుంగిపోయిన మహిళ చివరి ప్రయత్నంగా నారాయణ హాస్పిటల్ న్యూరోసర్జరీ విభాగంలోని డా॥ జి. విద్యాసాగర్ గారిని సంప్రదించారు.

డాక్టర్ విద్యాసాగర్ గారు ఆమెకు అవసరమైన పరీక్షలు నిర్వహించి, ఇది అత్యంత ప్రమాదకరమైన ఆపరేషన్ అయినప్పటికి నారాయణ హాస్పిటల్‌లో ఉన్న అత్యంత అధునాతన న్యూరోనావిగేషన్, ఇంట్రాఆపరేటివ్ మానిటరింగ్ మరియు ఇంట్రా ఆపరేటివ్ డాప్లర్ సహాయముతో ఆపరేషన్‌ను చేయడానికి వీలవుతుందని తెలిపారు. ఆ సమాధానంతో ఊరట పొందిన రోగి కుటుంబ సభ్యులు వెంటనే ఆపరేషన్‌కు అంగీకరించడంతో డా॥ జి. విద్యాసాగర్ గారు ఆమెకు విజయవంతంగా శస్త్రచికిత్స నిర్వహించారు. ఆపరేషన్ అనంతరం డా॥ విద్యాసాగర్ గారు మాట్లాడుతూ ఇటువంటి ప్రమాదకరమైన శస్త్రచికిత్సను విజయవంతం చేయడం వైద్య చరిత్రలోనే ఇది ప్రథమమని తెలిపారు. ఆపరేషన్ అనంతరం మూడవ రోజే ఆమె సాధారణ స్థితికి చేరుకుని కంటిచూపును పొందడమే కాకుండా, 20 సంవత్సరాలుగా పడుతున్న ఆరోగ్య వేదనకు ఉపశమనం పొందడంతోపాటు తన పనులు తాను చేసుకుంటుందని తెలిపారు.



డా॥ విద్యా సాగర్
ప్రొఫెసర్, న్యూరాలజి విభాగం
నారాయణ హాస్పిటల్

ఇలాంటి అరుదైన మరియు ఖరీదైన చికిత్సలు ఎన్టీఆర్ వైద్య సేవాపథకం ద్వారా సామాన్య ప్రజలకు అందించడం అభినందించ దగిన విషయం అని, ఇలాంటి సేవలు అందరూ వినియోగించుకోవాలని ఎన్టీఆర్ వైద్య సేవా పథకం జిల్లా కోఆర్డినేటర్ డా॥ సి. దయాకర్ గారు తెలిపారు.

ఈ సందర్భంగా సీఈవో డా॥ ఎస్. సతీష్ గారు మాట్లాడుతూ చాలా ఖరీదైన ఇలాంటి వైద్యం డా॥ ఎన్టీఆర్ వైద్య సేవా పథకం ద్వారా అందించడం జరిగిందని, అత్యంత ప్రమాదకరమైన శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించినందుకు న్యూరోసర్జన్ డా॥ జి. విద్యాసాగర్ మరియు వారి బృందాన్ని, అనస్థీషియా వైద్య బృందానికి అభినందనలు తెలిపారు. ఇలాంటి క్లిష్టమైన చికిత్సలు, శస్త్రచికిత్సలు సామాన్యుడికి అందుబాటులో ఉండాలని, నారాయణ హాస్పిటల్ ఎన్నోరకాల, ఎంతో విలువైన పథకాలను అమలుపరుస్తూ అందరికి ఆరోగ్యం అందిస్తుందని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో హాస్పిటల్ ఏజీఎం సి.హెచ్ భాస్కర్‌రెడ్డి గారు, మార్కెటింగ్ హెడ్ కె. సత్యనారాయణ గార్లు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి...

## వైద్యనారాయణం 5వ వార్షికోత్సవం పూర్తి అయిన సందర్భంగా ప్రముఖుల ప్రశంసలు



నారాయణ హాస్పిటల్ వారు అందిస్తున్న అనేక ఉచిత పథకాల గురించి చక్కగా తెలియజేస్తున్నారు, ఇది సామాన్య ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుంది, శస్త్రచికిత్సలలో వస్తున్న అధునాతన పద్ధతుల గురించి ఎప్పటికప్పుడు తెలియజేస్తున్నారు, నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు అధునాతన వైద్య పరికరాలను అందుబాటులో ఉంచి వాటి గురించి తెలియజేయడం చాలా బాగుంది. భవిష్యత్తులో మరిన్ని వసంతాలు జరుపుకోవాలని కోరుకుంటున్నాను, ఆల్ ది బెస్ట్ వైద్యనారాయణం.

**డా॥ ఎన్. బలరామయ్య నాయుడు,** ప్రెసిడెంట్
ఫ్రెండ్స్ వాకర్స్ అసోసియేషన్, ఎ.సి. స్టేడియం, నెల్లూరు జిల్లా



మెరుగైన ఆరోగ్య సమాచారం ప్రజలకు మరియు ప్రభుత్వ ప్రయివేటు సంస్థలకు చేరేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్న హాస్పిటల్స్ యాజమాన్యానికి ముందుగా హార్థిక శుభాకాంక్షలు... ప్రతి నెలా రంచనుగా పలకరిస్తూ ఆరోగ్య సమస్యలు, ఆధునిక వైద్యంకోసం అవలంబించే సాంకేతిక పరిజ్ఞానం సమగ్రంగా ప్రజల ముందుంచుతున్నందుకు... ముఖ్యంగా తెలుసుకుందాం, ప్రశ్నా సమాధానం ద్వారా అందిస్తున్న సమాచారం... ఆరోగ్యపరంగా తీసుకోవలసిన జాగ్రత్తలను తెలియజేస్తున్న తీరు బాగుంది. ఆరోగ్య సమస్యలపై ప్రాథమిక అవగాహన కల్పిస్తున్న వైద్యనారాయణం అంటే మాకెంతో అభిమానం.

**డా॥ పి.వి. శేషురెడ్డి,** సెక్రెటరి
ఇండియన్ మెడికల్ అసోసియేషన్, నెల్లూరు జిల్లా



వైద్య నారాయణం మాస పత్రికను నేను ప్రతి నెలా చదువుతున్నాను, ఇందులో ఎన్నో మంచి విషయాలను ప్రచురిస్తున్నారు. వైద్య విధానంలో వస్తున్న మార్పులను, ఆధునిక పరికరాల పని తీరు గురించి, శస్త్రచికిత్సలలో అవలంబిస్తున్న అధునాతన పద్ధతుల గురించి చక్కగా వివరిస్తూ ఎప్పటికప్పుడు మమ్మల్ని అప్‌డేట్ చేస్తున్నారు. మారుతున్న జీవన విధానం వలన నేడు ప్రజలు రకరకాల జబ్బుల బారిన పడుతున్నారు. ఇలాంటి సమయంలో ఇటువంటి అవగాహన పెంచే పత్రికలు ఎంతో అవసరం. ఈ పత్రికను ప్రజలకు ఉచితంగా అందించడం నిజంగా అభినందనీయం. మా వద్దకు వచ్చే వినియోగదారులు కూడా ఈ పత్రికపై ఆసక్తి కనపరచడపట్ల చాలా ఆనందంగా వుంది. ఆరవ వసంతంలోకి అడుగుపెడుతున్న శుభసందర్భంగా నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

**కె. అజయ్ కుమార్,** జనరల్ సెక్రెటరీ
కెమిస్ట్స్ & డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్, శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా

# కళ్ళను కాపాడుకోవాలంటే ముందు "చూపు" కీలకం

ప్రశ్న - సమాధానం

> రెండు కళ్లూ కలిసికట్టుగా పనిచేస్తేనే.... మనచూపు బాగుంటుంది. సంపూర్ణ దృష్టికి మనకు రెండు కళ్లు ఎంత అవసరమో.. ఆ రెండూ సమన్వయంతో పనిచేయటం కూడా అంతే అవసరం. కానీ 'మెల్ల' బాధితుల్లో.... ఆ సమన్వయం కొరవడి.. ఒక కన్ను ఒక దిక్కు చూస్తుంటే... రెండవది మరో దిక్కు చూస్తుండటం ..... పెద్ద సమస్యగా పరిణమిస్తుంది. దీన్ని నిర్లక్ష్యం చేస్తే చూపుకు చేటు.





డా॥ కుమార్ అమృత్
ఆప్తమాలజీ విభాగం
నారాయణ హాస్పిటల్

కానీ మెల్లపై మన సమాజంలో ఇప్పటికీ బోలెడు అపోహలు పాతుకుపోయాయి. ఎన్నో తప్పుడు నమ్మకాలు ప్రచారంలో ఉన్నాయి. ఇవన్నీ చూపుకి చేటు తెచ్చేవే. బిడ్డకు మెల్ల ఉందని గుర్తిస్తే వెంటనే పిల్లల నేత్ర వైద్యుని సలహా తీసుకోవటం అవసరమైతే దాన్ని సరిచేయించటం బిడ్డ భవిష్యత్తుకు చాలా కీలకం.

పసిపిల్లలకు అభంశుభం తెలియదు. కొన్ని ఆరోగ్య సమస్యలు తమను ఇబ్బంది పెడుతున్నా... వాటిని గురించి తల్లిదండ్రులకు చెప్పలేరు. కానీ వాటి విషయంలో తల్లిదండ్రులే శ్రద్ధ తీసుకుని వెంటనే చికిత్స చేయించకపోతే పిల్లలు జీవితాంతం బాధపడాల్సి వస్తుంది. ఇలాంటి సమస్యల్లో ముఖ్యంగా చెప్పుకోవాల్సింది.... మెల్ల . ఎందుకంటే తమ కంట్లో మెల్ల ఉన్నా పిల్లలకు నొప్పి, బాధా ఏదీ ఉండదు కాబట్టి తమకు కనిపిస్తున్నదే ఈ లోకమని భావిస్తూ అలాగే పెరిగి పెద్దవాళ్లవుతారు. కానీ దాని ప్రభావం వాళ్లను జీవితాంతం బాధిస్తుంది.

ప్ర : మెల్ల అంటే ఏమటి ?

జ : మన కళ్లు అద్భుతమైన కెమెరాల్లాంటివి, మన గుడ్లు రెండూ సమన్వయంతో పనిచేస్తూ రెండూ ఒకే దిశలో కదులుతూ ఒకే దృశ్యాన్ని రెండూ గ్రహించి... మెదడుకు పంపిస్తాయి. అలా అందిన ఆ దృశ్యాలు రెంటినీ సమన్వయించుకుని మెదడు మనకు పొడవు-వెడల్పు-లోతులన్నీ తెలిసేలా సంపూర్ణమైన దృశ్యాన్ని (త్రీడి చిత్రాన్ని) చూపిస్తుంది. ఇదీ సాధారణంగా జరిగేది. ఇలా మన రెండు కనుగుడ్లూ సమన్వయంతో ఒకే దిశలో కదిలేలా చూసేందుకు వాటిని ఒకే దిశలో కదిపేందుకు ఒక్కో కనుగుడ్డు వెనకా ఆరు కండరాలు సమన్వయంతో పనిచేస్తుంటాయి. కనుగుడ్డు కదలికలకు ఈ కండరాలే కీలకం. కానీ కొందరిలో ఈ కనుగుడ్ల కదలికల్లో సమన్వయం కొరవడుతుంది. ఫలితంగా ఒక కనుగుడ్డ ఒక దిక్కు చూస్తుంటే... రెండో కనుగుడ్డు మరో దిక్కు చూస్తుంటుంది. దీన్నే మనం మెల్ల (స్క్వింట్/స్ట్రెబిస్మస్) అని పిలుస్తాం.

ప్ర : మెల్లతో నష్టం ఏమిటి ?

జ : మెల్ల ఉన్న కన్ను పంపించే చిత్రం స్పష్టంగా ఉండదు. రెండు కళ్లూ పంపించే చిత్రాలూ ఒకే తీరుగా లేకపోవడం.. అవి సరిపోలకపోవటంతో క్రమేపి మెల్ల కన్ను పంపించే చిత్రాన్ని మెదడు గ్రహించటం మానేస్తుంది. ఉదాహరణకు కుడి కన్నులో మెల్ల ఉంటే ఆ కంటి నుంచి వచ్చే మసక, మసక దృశ్యాన్ని మెదడు సరిగా గ్రహించలేక.. మంచిగా ఉన్న ఎడమ కంటి నుంచి వచ్చే సంకేతాల మీద ఎక్కువగా ఆధారపడుతుంది. క్రమేపి కుడి కంటి నుంచి మెదడుకు అందాల్సిన సంకేతాలు క్షీణించిపోతాయి. దీనివల్ల మెదడులో దృశ్యాలను క్రోడీకరించే ప్రక్రియ దెబ్బతిని మెదడులోని అయా భాగాలు బలహీనపడతాయి. ఏళ్లు గడుస్తున్న కొద్దీ ఆ కంటి పనితీరు మరింత మందగిస్తుంది. దీన్నే 'లేజీ ఐ (ఆంబ్లయోపియా)' అంటారు. ఫలితంగా మెదడు ఒక కంటి మీదే ఆధారపడటానికి అలవాటు పడిపోతుంది. దీనివల్ల సమగ్రమైన, సంపూర్ణమైన (బైనాక్యులర్, త్రీడి విజన్) దృష్టిలోపిస్తుంది. రోడ్డు మీద ఏదైనా వాహనం వస్తున్నప్పుడు అదెంత దూరంలో ఉంది, ఏ దిశలో వస్తోంది వంటి అంశాలను సరిగా అంచనా వేయలేరు. చూడటంలో అస్పష్టత నుంచి ప్రమాదాల బారినపడటం వరకూ... ఎన్నో ఇబ్బందులు ఎదురవుతాయి.

ప్ర : ఈ మెల్ల ఎందుకొస్తుంది ?

జ : మెల్ల ఎందుకొస్తుందో స్పష్టమైన కారణాలు తెలియదు. ఓ 10-20% మందిలో ఇది జన్యుపరంగా రావొచ్చు. 50-60% మందిలో మాత్రం ఖచ్చితంగా కారణం చెప్పటం కష్టం. చాలా అరుదుగా మెదడులో కణుతులు, ఇన్ఫెక్షన్ల వంటి జబ్బులు, మెదడుకు తగినంత ఆక్సిజన్ అందకపోవడం, చిన్నతనంలోనే శుక్లాలు ఉండటం, కంటికి దెబ్బ తగలటం, కంట్లో కణతుల వంటి వాటి వల్ల రావచ్చు. కానీ ఇలాంటివి చాలా చాలా అరుదు. ఎక్కువ శాతం మందిలో ఇలాంటి కారణాలేమి లేకుండానే మెల్ల మొదలవుతుంది.

ప్ర : మెల్లను గుర్తించడం ఎలా ?

జ : మెల్లను గుర్తించడం కష్టమేం కాదు. చాలా వరకూ తల్లిదండ్రులే తేలికగా పసిగడతారు. పసిబిడ్డ తల్లి ముఖాన్ని చూసి నవ్వకపోవటం, కళ్లలోకి కళ్లు పెట్టి చూడలేకపోవడం... మెల్లను గుర్తించటానికి తొలి లక్షణాలుగా భావించొచ్చు. కనుగుడ్లు వేర్వేరు దిక్కుల్లో తిరుగుతుండటం, ఒక కన్ను పూర్తిగా కదులుతుంటే రెండో కన్ను దాన్ని అనుసరించకపోవడం.. ఇలాంటి లక్షణాలను బట్టి మెల్లను గుర్తించొచ్చు. చాలసార్లు ఫోటోల్లో మెల్ల స్పష్టంగా కనబడుతుంది. అరుదుగా మెల్ల కారణంగా కొందరిలో కనుగుడ్లు పైకీ కిందకీ కదిలిపోతుంటాయి కూడా (షేకింగ్/నిస్టాగ్మస్) అయితే 80% మందిలో ఒక కనుగుడ్డు రెండోదాని కన్నా భిన్నంగా బయటివైపో, లోపలివైపో, పైకో, కిందికో తిరిగి ఉండటం కనిపిస్తుంది.

ప్ర : మెల్లలో ఏమైనా రకాలున్నాయా ?

జ : మెల్లలో ప్రధానంగా రెండు రకాలున్నాయి. ఒకటి రోజంతా.. నిరంతరం కనబడే రకం. రెండోది రోజులో ఎప్పుడన్నా కొన్ని కొన్ని సమయాల్లో, ముఖ్యంగా బాగా అలసినప్పుడు, తీవ్రమైన జ్వరం వచ్చినపుడు, పగటి కలలు కంటున్నప్పుడు కనబడుతూ.. ఆ తర్వాత పోతుంటుంది. వీటిలో ఏది కనబడినా, ఏ కొంచెం అనుమానం ఉన్నా పిల్లల కంటి వైద్యులతో పరీక్ష చేయించటం ఉత్తమం. ఈ పరీక్ష ఎంత చిన్న వయసులో చేయిస్తే అంత మంచిది. ఏడాదిలోపు మరీ ఉత్తమం.

ప్ర : సర్జరీ ఎప్పుడు మేలు ?

జ : పసితనంలోనే మెల్ల కనబడితే 8-9 నెలల వయసులో సర్జరీ చేయటం ఉత్తమం. దీనవల్ల చూపు దెబ్బతినకుండా ఉంటుంది. కనుగుడ్లూ రెండూ చక్కటి సమన్వయంతో పనిచేస్తాయి కాబట్టి మెదడులోనూ పెద్దగా మార్పులు రావు. చూపు క్షీణించటమన్న సమస్య ఉండదు. స్కూలుకు వెళ్లే పిల్లలు ఎంతో సంతోషంగా ఉంటారు. కొన్ని రకాలైతే 4-5 ఏళ్లు ఆగొచ్చు. కానీ దేనికి ఆగొచ్చు, దేనికి ఆగకూడదు అన్నది వైద్యులే నిర్ధారించాల్సి ఉంటుంది.

**మెల్ల అపోహల పుట్ట మెల్ల పై మన సమాజంలో బోలెడు అపోహలు పాతుకుపోయాయి.**

1. మెల్ల కన్ను అదృష్టానికి చిహ్నం అని నమ్మే వాళ్లున్నారు...... కానీ మెల్ల వల్ల అందం ఇనుమడించకపోగా తోటి వారు గేలి చేయటం, చిన్న చూపు చూడటం, వీరితో స్నేహం చేయడానికి అంతగా ముందుకురాకపోవటం.. ఇలాంటి సమస్యలతో సతమతమవుతూ క్రమేపీ ఈ పిల్లలు న్యూనతా భావానికి గురవుతుంటారు. ఈ విషయాన్ని చాలామంది తల్లిదండ్రులు గమనించడం లేదు.
2. మెల్లకన్ను దేవుడిచ్చిన వరంగా నమ్మేవాళ్లూ ఉన్నారు.... కానీ వాస్తవానికి ఇది వరం కాదు... మెల్లను నిర్లక్ష్యం చేస్తే ఆ కంటి చూపు తగ్గే ప్రమాదం పొంచి ఉంది.
3. పిల్లలు పెరిగి పెద్దవుతున్న కొద్దీ దానంతట అదే పోతుందని భావిస్తూ తాత్సారం చేసేవాళ్లూ ఉన్నారు. కొందరు వైద్యులు కూడా 5-6 ఏళ్ల వరకూ చూడొచ్చని సూచిస్తుంటారు గానీ మెల్ల తీవ్రంగా ఉన్నప్పుడు చిన్న వయసులోనే దాన్ని సరిదిద్దకపోతే ఆ కంటి చూపు క్షిణించిపోయే ప్రమాదం ఉంటుంది. ఇక పెద్ద వయసులో దాన్ని సరిచేసినా అప్పటికే చాలా నష్టం జరిగిపోతుంది. ఫలితాలు సంపూర్ణంగా ఉండవు.

ప్రతివారం మీ డాక్టర్ ACT సిటీ ఛానల్‌లో



## హలో.. డాక్టర్ గారు నమస్తే

ఆరోగ్యంపై అవగాహన పెంచేందుకు, జబ్బుల పట్ల ప్రజలకున్న సందేహాలను, అపోహలను నివృత్తి చేసేందుకు నారాయణ హాస్పిటల్ వారు నిర్వహిస్తున్న మరో వినూత్న కార్యక్రమం "ఈవారం మీ డాక్టర్" ఈ కార్యక్రమం ప్రతి ఆదివారం సాయంత్రం 5 గంటలకు యాక్ట్ సిటీ ఛానల్ నందు ప్రసారమౌతుంది. ఇందులో వైద్యులు ప్రజలకు ఉన్న సందేహాలను తక్షణం నివృత్తి చేస్తారు. ఆ వివరాలు మీ కోసం..



తేది 23-9-2018
డా॥ తిరునావుక్కరసు విభాగం: సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజి

తేది 30-9-2018
డా॥ పి. శ్రీనివాసరావు విభాగం: ప్లాస్టిక్ సర్జరీ

తేది 7-10-2018
డా॥ కె. కృష్ణచైతన్య విభాగం: E.N.T.

తేది 14-10-2018
డా॥ ఎస్. రాఘవేంద్ర విభాగం: నెఫ్రాలజి

